ప్లాస్టిక్ రహిత జిల్లాగా పార్వతీపురంను తీర్చిదిద్దాలి: కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలో ప్లాస్టిక్‌ను, చెత్తను పూర్తిగా నిషేధిస్తూ ప్లాస్టిక్ రహిత జిల్లాగా పార్వతీపురంను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని అన్నిపురపాలక సంఘాలలో, పంచాయతీల్లో దీనిపై ఒక తీర్మానం చేసి అమలు చేయాలన్నారు. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తున్నట్లు బోర్డులు, ఫ్లెక్సిలను ఏర్పాటు చేయాలని సూచించారు. భవిష్యతులో పేపర్, క్లాత్ బ్యాగులను ప్రోత్సహించాలని, ఇందుకు స్వయం సహాయక బృందాలను వినియోగించు కోవాలని కలెక్టర్ వివరించారు. ప్లాస్టిక్ రహిత పార్వతీపురం జిల్లాలో భాగంగా తీర్మానం అమలైన పిదప ఎవరైన ప్లాస్టిక్ వినియోగి ంచినట్లయితే, వారికి జరిమానా విధిస్తామని కలెక్టర్ తేల్చి చెప్పారు. ప్రతీనెల మూడవశనివారం స్వచ్ఛంధ్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని, అయితే ఆ ఒక్కరోజుకే పరిమితం కాకుండా ప్రతి రోజూ ప్రభుత్వ కార్యా లయాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను కోరారు. ఏఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని అమలు చేస్తుందో, దానికి అనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. ప్రతి అంశంలోనూ పరిశుభ్రతను పాటించి ఐఎస్‌ఓ సర్టిఫికేషన్ సాధించాలని, అలాగే ఉత్తమ కార్యాలయానికి జిల్లా యంత్రాంగం తరపున సర్టిఫికేటును బహుకరిస్తామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ, ఇన్‌చార్జి జేసీ కె.హేమలత, ఎస్డీసీ పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీరింగ్ అధికారులు కె.రాబర్ట్ పాల్,బి.శ్యామల, డా.ఎస్. మన్మధరావు, ఓ.ప్రభాకరరావు, కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ, డ్వామా, ఐసీడీఎస్ పీడీలు సుధారాణి, కె.రామ చంద్ర రావు, డా. టి.కనకదుర్గ, బీసీ సంక్షేమ అధికారి ఎస్.కృష్ణ, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహనరావు, డీఎస్డీఓ కె.సాయికృష్ణ చైతన్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ గ్రీవెన్స్‌కు 61 వినతులు

విశాలాంధ్ర - సీతంపేట: ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీడీఏలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలను సమర్పించుకున్నారు. మొత్తం 61 మంది వినతి పత్రాలు సమర్పించారు. ఈతమానుగూడ గ్రామానికి చెందిన సవర సింహాచలం వైద్యశాఖలో ఉద్యోగం ఇప్పించాలని, సీతంపేట మండలం ఎర్రకువ్వారిగూడ గ్రామానికి చెందిన సవర త్రినాథ్ ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో చిన్న షాప్ పెట్టుకొనుటకు అనుమతి ఇప్పించాలని తదితనెర వినతులు అందజేశారు. ఈ వినతులపై దృష్టిసారించి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని పీఓ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమాదేవి, పీహెచ్‌ఓ వెంకట గణేష్, డిప్యూటీ డీఈవో కుమార్, రోడ్లు భవనాల శాఖ డీఈ శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు, ఉపాధి హామీ ఏపీడీ శ్రీహరిరావు, ఇతర సెక్టోరల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంచార ఎక్స్ రే మిషన్ ప్రారంభం

విశాలాంధ్ర - పార్వతీపురం: గిరిజన ప్రాంతాల్లోని క్షయవ్యాధి రోగుల కోసం సంచార ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విరాళంగా అందించిన సంచార ఎక్స్ రే మిషన్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మ లక్ష్మీపురం, కురుపాం మండలాల్లో క్షయవ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారన్నారు. అటువంటి వారందరూ ఇకపై ఎక్స్ రే కొరకు పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రికి రావలసిన అవసరం లేదని, ఈ మిషన్ ద్వారా రోగుల ఇంటి వద్దనే ఎక్స్ రే తీసుకునే సౌలభ్యం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. రూ.30 లక్షల విలువ గల ఈ యూనిట్ ను షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కమాండర్ వై.ఫణీంద్ర విరాళంగా అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా రెవెన్యూ అధికారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

విశాలాంధ్ర - సీతంపేట: ఈ నెల 9న విజయనగరం రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇంటర్ జిల్లా స్థాయి కరాటే పోటీల్లో మన్యం పార్వతీపురం జిల్లా సీతంపేట మండలం పెద్దగూడ పంచాయతీ పరిధిలో ఉన్న అచ్చబ గ్రామానికి చెందిన కొండింతల దీపక్, నిమ్మక హర్షలకు రెండు బంగారు పతకాలు సాధించినట్టు కోచ్ కొండింతల సందీప్, కరాటే చైర్మన్ ఎన్. రామారావు తెలిపారు.

12న ఆశీల వేలంపాట

విశాలాంధ్ర - పాలకొండ: పాలకొండ నగర పంచాయతీ పట్టణంలో రోజువారి ఆశీలు వసూలు చేసే వేలంపాట ఈ నెల 12వ తేది బుధవారం ఉదయం 11 గంటలకు కార్యాలయ ఆవరణలో నిర్వహించబడునని కమిషనర్ జయరాం ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. వివరాల కోసం కార్యాలయ పనివేళలో సంప్రదించాలని కోరారు. పాత బకాయిలు ఉన్నవారు సాల్వెన్స్ ధ్రువపత్రాలు కోసం వస్తే అనర్హులని తెలిపారు.

యువతపోరుకు తరలిరండి

మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర - సాలూరు: కూటమి ప్రభుత్వం యువతకు, నిరుద్యోగులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వైసీపీ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన యువతపోరు కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులతో కలిసి తరలి రావాలని పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబార్స్‌మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన 4600 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. నిరుద్యోగ యువతకి నెలకు 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారన్నారు. ఈ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని 12వ తేదీన కలెక్టర్‌లకు అందజేస్తామన్నారు. పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక బోసుబొమ్మ వద్ద అదేరోజు నిర్వహిస్తామన్నారు. వెలమపేటకు చెందిన యువకులు టిడిపి, జనసేన పార్టీలను వీడి వైసీపీలో చేరారు. వారిలో కిలపర్తి రాజేష్, పూసర్ల దిలీప్, సంకుర్తి వెంకటేష్, సింగారపు గణేష్, గులివల్లి నవీన్, లంక శ్రీను, కోట సతీష్‌లు ఉన్నారు.

యువత పోరును విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే అలజంగి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: మన్యం జిల్లా కేంద్రంలో 12వ తేదీన తలపెట్టే యువత పోరు కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు. సోమవారం పోస్టర్‌ను విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి అధికారం చేపట్టి ఇప్పటికే సుమారుగా 10 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ కూడా రాష్ట్రంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పరిస్థితి లేక ఉద్యోగాల కల్పన లేకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను అలానే ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెనల బకాయిలు చెల్లించకుండా మోసగించిందన్నారు. కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బకాయిలు చెల్లించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈనెల 12వ తేదీన "యువత పోరు" చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, పార్వతీపురం అర్బన్, మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, బొమ్మి రమేష్, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ షఫీ, రాష్ట్ర పార్టీ ఇంటెలెక్చువల్ ఫోరం ఉప కార్యదర్శి సిద్ధార్థ జగన్నాథం పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - వీరఘట్టం: పాలకొండ నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సమక్షంలో వీరఘట్టం మండలం జనసేన టీమ్ ఆధ్వర్యంలో ఛలో పిఠాపురం జనసేన ఆవిర్భావ సభ పోస్టర్‌ను ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ చేతులు మీదగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగ రంగ వైభవోపేతంగా జరుపుకుంటున్న, జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని కలిసికట్టుగా విజయవంతం చేద్దామన్నారు. 14వ తేదీన పిఠాపురం, చిత్రాడలో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ విజయోత్సవ సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, క్రియాశీలక వాలంటీర్ మత్స పుండరికం, టౌన్ నాయుకులు కర్నేనా సాయి పవన్, ఉదయాన చరణ్, సిరాపు నాగరాజు, పుప్పాల పురుషోత్తం, దత్తి గోపాల్ మెడిద సందీప్, బొమ్మాలి వినోద్, రౌతు నవీన్, రాజాపు కుమార్ నిడగంటి ఉమా, పాలక వినోద్ పాల్గొన్నారు.

నారాయణపురం మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - బలిజిపేట: బలిజిపేట మండలం సిపిఎం నాయకులు నారాయణపురం బ్రిడ్జి రోడ్డు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రెడ్డి వేణు మాట్లాడుతూ బ్రిడ్జి పనులు పూర్తయ్యాయని పార్వతీపురం జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉంటుందని వెంటనే పార్వతీపురం డిపో మేనేజర్ పార్వతిపురం నుండి నారాయణపురం మీదుగా బలిజిపేటకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గేదెల సత్యనారాయణ, దన్నాన తిర్నాథ, రెడ్డి సూరి, యమ్మల మన్మధరావు పాల్గొన్నారు.

జీడి పిక్కలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర - కురుపాం: మన్యం జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో జీడి మామిడి పంట పండిస్తున్న జీడీ పంటకు గిట్టుబాటు ధరలు కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిడితి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కొండ లేవిడి రబ్బరు తోటలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. జీడి పంటకు నిర్దిష్టమైన ధర లేకపోవడంతో రైతుల చేతికి పంట వచ్చే సమయంలో వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి కేజీ జీడి మామిడి పిక్కల ధర 100కు మించి కొనడం లేదని దళారీలు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడి మామిడి పంటకు ప్రభు త్వమే ధర ప్రకటించి క్వింటాకు 20వేల రూపాయలు ఇవ్వాలని, జీడి మామిడి ప్రాసెసింగ్ యూనిట్‌లను ఉప ఉత్పత్తుల సంస్థలను ఏర్పాటు చేసి గిరిజనులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని జీడి మామిడి పంటకు అనుసంధానం చేసి కూలీల సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ జీడి మామిడి రైతుల జిల్లా కన్వేనింగ్ సమితి 9 మందితో ఏర్పాటు చేయటం జరిగింది. పువ్వల ప్రసాద్‌ను జిల్లా కన్వీనర్‌గా ఎన్నుకోవడం జరిగింది. ఈనెల 11 నుంచి 17 తేదీ మధ్యలో గ్రామ సచివాలయాలకి విజ్ఞాపన పత్రాలు అందిస్తామన్నారు. 20వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం పార్వతీపురంలో ధర్నాకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిం గన్న, రామ్మూర్తి, విడ్డిక సూర్యనారాయణ, ఆరిక బుడ్డయ్య, మల్లేశ్వరరావు తదితరులున్నారు.

తాగునీటి కోసం ప్రజల ఇక్కట్లు

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్

విశాలాంధ్ర - అరకులోయ: ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆంధ్రా ఊటీ అందాల అరకులోయలో గత వారం రోజులుగా కుళాయిల నుండి నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అగచాట్లు పడుతున్నారని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అన్నారు. అరకులోయలో తీవ్ర మంచినీటి సమస్యపై శరభగుడ కాలనీలో నల్లాలు,బోరింగులు వద్ద కాలనీ ప్రజలు చేపట్టిన నిరసన కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ పెదలబుడు పంచాయతీ పరిధి అరకులోయ పట్టణంలోని శరభ గూడ, జడ్పీ కాలనీ, ఆదివాసీ కాలనీ, సి కాలనీ, బీ కాలనీ, హౌసింగ్ కాలనీ తదితర ప్రాంతాలలో వారం రోజులుగా మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అగచాట్లు పడుతున్నారని ఆయన తెలియజేశారు. ఆ పథకం కింద..ఈ పథకం కింద.. ఇంటింటికి తాగునీటి సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని అయితే ఆచరణలో అవి అమలు కావడం లేదని ఆయన వాపోయారు. మంచినీటి సమస్య పరిష్కారం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని జిల్లా అధికారులు ఒకపక్క ప్రకటనలు గుప్పిస్తుండగా వాస్తవంగా ఎందుకు తీవ్ర మంచినీటి సమస్య ఏర్పడుతుందని ఆయన ప్రశ్నించారు. వేసవి ప్రారంభంలోనే మంచినీటి సమస్య ఈ విధంగా ఉంటే ముందు ముందు మందు వేసవిలో ఈ సమస్య తీవ్రత ఏ విధంగా ఉంటుందో చెప్పన క్కర్లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, పంచాయతీ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అరకులోయ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శరభ గూడ కాలనీ గ్రామ ప్రజలు మాదల కాసులమ్మ, కొర్ర రాజేశ్వరి, కిలో కుమారి, కిలో రాజు, అజయ్, వెంకట్రావు, మాదల నినుబుడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు పిఎంఎస్ఎంఎను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పి ఎం ఎస్ ఎం ఏ) కార్యక్రమాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.ఇందిరా ప్రియాంక, స్త్రీ వైద్య నిపుణురాలు అనూష (గైనకాలజిస్ట్) అన్నారు. ప్రతి నెల తొమ్మిదో తారీఖున అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను, ప్రాంతీయ ఆసుపత్రి లోనూ, యుపిహెచ్‌లో ఈ కార్యక్రమం (పి ఎం ఎస్ ఎం ఏ) జరుగుతున్న విషయం తెలిసిందే. కాగా ఈ నెల తొమ్మిదో తేదీ ఆదివారం కావడంతో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలంలోని పలు గ్రామాలకు చెందిన గర్భిణీలు సోమవారం ఉదయమే ఆసుపత్రికి చేరుకున్నారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆస్పత్రి అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి వారికి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీలు విధిగా వైద్య సేవలు పొందాలన్నారు. ప్రతి గర్భిణీ మూడో నెల నుంచి తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు సూచించారు. ప్రతి నెల 9వ తారీఖున జరుగుతున్న ఈ కార్యక్రమంను క్రమం తప్పకుండా గర్భిణీలు అందరూ సద్వినియోగం చేసుకుంటే, ప్రసవ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, అధిక సంఖ్యలో గర్భిణీలు పాల్గొన్నారు.

భక్తి భావాన్ని నింపేందుకు దానధర్మ ట్రస్ట్ సేవలు

ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్

విశాలాంధ్ర - కొయ్యూరు: గిరిజనులలో భక్తి భావాన్ని నింపేందుకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోందని ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని బట్టబనుకుల కొత్తూరు, బాలానగరం గ్రామాల్లోని ఆలయాలకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన మూడు మైక్ సెట్‌లను ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పూజారులు పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత గిరిజనులలో భక్తి భావాన్ని నింపేందుకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. మన్య ప్రాంతంలోని నూతన ఆలయాలకు విగ్రహాలు, మైక్ సెట్‌లు, భజన తాళాలు, శ్రావణ, కార్తీక మాసాలలో పూజా సామాగ్రి, వృద్ధులకు చీరలు దుప్పట్లు పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే నేడు బట్టబనుకుల సీతారామాలయం, చిట్టింపాడు పంచాయతీ కొత్తూరు రామాలయం, మంప పంచాయతీ బాలానగరం బాల వినాయక ఆలయానికి దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన మైక్ సెట్ లతో పాటు పాడి, టెంకపాడు, గన్నర్లపాలెం, గదబపాలెం మర్రిపాలెం, మూలపేట ధర్మవరం, కృష్ణాపురం తదితర 9 గ్రామాల ఆలయాలకు భజన తాళాలను అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భజన గురువు పల్లి లోవరాజు, ఎస్ ఎస్ ఎఫ్ మండల ధర్మ ప్రచారక్ శ్రీను, అర్చక సేవా కమిటీ కన్వీనర్ మల్లేష్, అర్చక సమైక్య సభ్యులు కృష్ణంరాజు నాగేశ్వరరావు పలు గ్రామాల గిరిజన పూజారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పీఎం జన్‌మాన్ ఇళ్లస్థలాలు వెంటనే ఇవ్వాలి

విశాలాంధ్ర - పెదబయలు: మండలంలోని సీత గుంట గ్రామ సచివాలయం పరిధిలో గల పెదబయలు గ్రామానికి చెందిన ఆదివాసి వెనకబడిన తెగలకు చెందిన పీఎం జన్‌మాన్ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు వెంటనే ఇల్లు స్థలాలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి బొండ సన్నిబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం సన్నిబాబు మాట్లాడుతూ సచివాలయం పరిధిలో నివాసం ఉంటున్న కిముడు శాంతి, వెచ్చంగి లలిత, కె,నిర్మల, దాడియా, మణి చొంపి, నూకలమ్మ మొత్తం పదిమందికి గత వైసిపి ప్రభుత్వం వైఎస్సార్ జగనన్న కాలనీల పేరుతో ఆదివాసి వెనుకబడిన తెగలకు ఇల్లు నిర్మించుకోమని ఇల్లు స్థలాలు కేటాయించి ందన్నారు. అలాగే ఇటీవల కేంద్రం ప్రభుత్వం వెనుకబడినటువంటి ఆదివాసి తెగలకు పిఎం జన్‌మాన్ ఇల్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేశారని ఇల్లు నిర్మించుకొనుటకు ఇల్లు స్థలం పట్టాలు ఇచ్చారు కానీ స్థలం లేని కారణంగా లబ్ధిదారులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి వెనుకబడిన గిరిజన పీఎం జన్‌మాన్ ఇల్లు మంజూరు లబ్ధిదారులు పాల్గొన్నారు.

'యువత పోరు'లో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - అనంతగిరి: విద్యార్థులకు, యువతకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని 'యువత పోరు' అనే కార్యక్రమం ఈనెల 12న జరుగు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అరకులోయ శాసనసభ్యులు రేగం మత్యలింగం పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4600 కోట్లు రియాంబర్స్మెంట్ బకాయి తక్షణం విద్యాసంస్థలకు చెల్లించాలని ఈ నెల 12న రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలో వైసీపీ ఆధ్వర్యంలో యువత పోరు నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకునే దాఖలాలు కనిపించడం లేదని చెల్లని హామీలు ఇచ్చి అధికారం చేపట్టారు అన్నారు. అనంతగిరి మండలంలో నూతనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొర్రా సూర్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నీలవేణి, మాజీ జడ్పిటిసి దూరు గంగన్నదొర, ఉపాధ్యక్షులు జయవర్ధని, సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - డుంబ్రిగుడ: మండలంలోని రంగిలిసింగి పంచాయతీ వాకపల్లి గ్రామంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆ గ్రామస్తులు స్థానిక సీపీఎం ఆధ్వర్యంలో గుంట సీమ సచివాలయ కేంద్రంలో సోమవారం ఆందోళన చేపట్టి సచివాలయ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆ పార్టీ మండల నాయకుడు పి.డొంబు మాట్లాడుతూ వాకపల్లి గ్రామంలో తాగునీటి సౌకర్యం కొరకు గత ఏడాది జల జీవన్ పథకం ద్వారా గ్రావిటీ పథకం మంజూరైనా నిర్మించడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ గ్రామంలో ఇప్పటివరకు గ్రావిటీ పథకం నిర్మించ లేదన్నారు. దీంతో గ్రామస్తుల సమీపంలోని పొలంలోని నీటిని సేకరించి ఉపయోగిస్తూ పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కలుషిత నీటిని ఉపయోగించడం వల్ల ఆ గ్రామస్తులు మలేరియా, టైఫాయిడ్ వ్యాధులకు గురవుతూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో గ్రావిటీ పథకం నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రాందాస్ పొద్దు, జిన్ను, కృష్ణారావు, బాలదేవు, ఆ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - జీకే వీది: జీకే వీధిలో పోలీస్ శాఖ చింతపల్లి ఏఎస్పీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. మెగా కంటి వైద్య శిబిరంలో 136 మంది రోగులకు చికిత్స అందించి, వారిలో 43 మందికి కంటి పరీక్షలు అవసరం కాగా, వారందరినీ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించి అక్కడ వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని ఏఎస్పీ, జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్ అన్నారు. కంటి ఆపరేషన్ చేసుకునే వారికి, ఉచితంగా రవాణా సౌకర్యం, భోజన వసతి, అన్ని ఏర్పాటు చేసిన ఏఎస్పీ, సీఐ వరప్రసాద్, ఎస్సై అప్పల సూరి, పోలీస్ సిబ్బందికి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు పేషంట్స్ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, ఎస్సై అప్పలసూరి, పోలీస్ సిబ్బంది, శంకర్ ఫౌండేషన్ హాస్పటల్ డాక్టర్స్, వారి సిబ్బంది, జీ కే వీధి వైద్యాధికారులు, ధారకొండ వైద్యాధికారి, హాస్పటిల్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడ్ టచ్.. బాడ్ టచ్‌పై అవగాహన అవసరం

విశాలాంధ్ర - అరకులోయ: సమాజంలో ప్రతి ఒక్క ఆడపిల్లలు గుడ్ టచ్..బ్యాడ్ టచ్‌పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం సాయంత్రం గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ కార్యక్రమం పోలీస్ శాఖ

ఆధ్వర్యంలో జరిగింది. సీఐ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలకు ఎప్పటికప్పుడు చెడు అలవాట్లు, మత్తు పానీయాలు, ఆన్లైన్ మోసాలు తదితర విషయాలపై చైతన్య పరుస్తూ ఉండాలని పిలుపునిచ్చారు. బాగా చదువుకుంటే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని, చదువును నిర్లక్ష్యం చేస్తే ,ఇతర చెడు వ్యసనాలకు బానిస అయితే భవిష్యత్తు నాశనం అవుతుందని ఆయన హితబోధ చేశారు.ఈనెల 17వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సంపాదించి పాఠశాలకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కాగా హైస్కూల్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన సిఐ ఎల్.హిమగిరి పాఠశాలకు స్టేజ్ మరమ్మతుల నిమిత్తం పదివేల రూపాయలు చిరు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాంగుల మోహన్రావు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది కృతజ్ఞతలు తెలుపుతూ దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అరకులోయ పోలీస్ స్టేషన్ శిక్షణ మహిళ ఎస్సైలు శకుంతల, భావ్య, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలి

విశాలాంధ్ర - గంగవరం: గ్రామ సచివాలయాల్లోని ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని తహశీల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని గంగవరం సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బంది ఫీల్డ్ వర్కుకు వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్ నందు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎవరు విధులకు గైర్హాజరు కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ స్వామి, వీఆర్వో వెంకన్న దొర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహాలకు యుబీఐ ఫర్నిచర్ వితరణ

విశాలాంధ్ర - పార్వతీపురం: పార్వతీపురంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో వినియోగార్థం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఫర్నిచరును అందజేసినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. కార్పొరేట్ సామాజిక భాధ్యత (సీఎస్ఆర్) కింద లక్ష రూపాయలు విలువైన 4 బీరువాలు, 4 టేబుళ్ళు, 4విజిటింగ్ చైర్స్, 20 నీల్ కమల్ కుర్చీలను విరాళంగా అందించినట్లు చెప్పారు. యుబీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం ఫర్నిచర్ వితరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా యుబీఐ శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయం అధికారులు ఫర్నిచర్‌ను కలెక్టర్‌కు అందజేశారు. వసతిగృహాలకు ఫర్నిచర్‌ను అందజేయడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా రెవెన్యూ అధికారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విఘ్నేశ్వర కళ్యాణం

విశాలాంధ్ర - సీతంపేట: మండల కేంద్రంలో సోమవారం విఘ్నేశ్వరుడి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం వేద పండితులు వేమకోటి సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం 2000 మంది భక్తులకు అన్న ప్రసాదాలను అందించారు. అనంతరం విఘ్నేశ్వర స్వామి వారి కళ్యాణం, బిడ్డక సూర్యారావు దంపతులు, మూటక రవికుమార్ దంపతులు, అలంకార్ శ్రీనివాసరావు దంపతులు స్వామివారి కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆరినాన. ప్రకాష్ మాస్టారు, నిమ్మక కాంతారావు, కుండంగి కాంతారావు, ఇంజిరాపు. ఉమా మహేశ్వరరావు, దామోదర యేసు బాబు, చుక్కల సూర్యనారాయణ, ఇందువు త్రినాథరావు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - చింతూరు: వలంటీర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 17వ తేదీన చలో విజయవాడను జయప్రదం చేయాలని రంపచోడవరం జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పిలుపునిచ్చారు. వాలంటీర్లు సమస్యల పరిష్కరించాలని కోరుతూ చింతూరు మండల వాలంటీర్లు యూనియన్ మండల కార్యదర్శి కలుములు మహేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని, వాలంటరీలకు గౌరవ వేతనం పదివేల రూపాయలు అందిస్తానని మోసం చేసిందన్నారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల కార్యదర్శి భూక్య కుమార్, నాయకులు గడ్డల వనరాజ్, సాదుల రామిరెడ్డి, రాజు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు పర్యటన

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: జిల్లాలో స్టేట్ ఫుడ్ కమిషన్ సభ్యులు బి.కాంతారావు పర్యటిస్తున్నట్లు ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ కె.హేమలత తెలిపారు. ఆయన బుధవారం రాత్రికి జిల్లాకి చేరుకొని బస వేయడం జరుగుతుందని గురువారం ఉదయం 10 గంటలకు సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి ఆయన హాజరు అవుతారని ఆమె తెలిపారు. క్షేత్ర స్థాయిలో పర్యటన చేస్తారన్నారు.

కామ్రేడ్ ఆమనగంటి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర - బెలగాం: పార్వతీపురం ఎపి ఎన్జీఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కామ్రేడ్ ఆమనగంటి శ్రీరాములు 104వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి

జిల్లా ఎపి ఎన్జీఓ సహాధ్యక్షులు కామ్రేడ్ జీవిఆర్ఎస్ కిషోర్ మాట్లాడుతూ 74 సంవత్సరాల ఎపి ఎన్జీవో సంఘ స్థాపనలో కామ్రేడ్ ఆమనగంటి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఎపి ఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఒక రూపాయి డిఏ కోసం చేసిన పోరాటం నుండి ఈరోజు వరకు మన సంఘం చేసిన అన్ని పోరాటాలకు శ్రీరాములు ఇచ్చిన స్ఫూర్తి ఎంతో కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎన్జీఓ సంఘ నాయకులు పుష్ప, ఎం.శ్రీధర్, నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకురాలు వి.పి చంద్రసాయి, ఎపి ఎన్జీఓ కార్యవర్గ సభ్యులు మంజుల, గణేష్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరుని కళ్యాణానికి ఏర్పాట్లు

విశాలాంధ్ర - ఎటపాక: శుక్రవారం జరుగునున్న శ్రీ వేంకటేశ్వరుని

కల్యాణిని వెంకటేశ్వర దేవస్థానాన్ని ముస్తాబు చేస్తున్నారు. హోలీ పండుగ సందర్భంగా ఎటపాక మండలంలోని వెంకట రెడ్డి పేటలో ఈ నెల 14న శ్రీ వేంకటేశ్వరుని కల్యాణం నిర్వహించనున్నారు. ఈ కళ్యాణానికి ఆలయం ముస్తాబు చేస్తున్నారు. పందిళ్లు ఏర్పాటు చేసి, రంగులతో వేయించి, విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అవాంఛీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

12 నుంచి లోతుగెడ్డలో రామాలయం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని లోతు గెడ్డ పంచాయతీ కేంద్రంలో ఈ నెల 12 నుంచి 14 వరకు సీతారాముల నూతన ఆలయ ప్రారంభోత్సవంతో పాటు విగ్రహాల ప్రతిష్ఠ చేయనున్నట్లు ఆ పంచాయతీ సర్పంచ్ చింతర్ల సునీల్ అన్నారు. ముఖ్య అతిథులుగా జిసిసి చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్, తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి విచ్చేయుచున్న ఈ కార్యక్రమంలో ఆలయ ప్రారంభోత్సవం తో పాటు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించబడునని, భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ మేరకు 12న విఘ్నేశ్వర పూజ, పుణ్య ప్రవచనం, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, గో పూజ ఉంటాయన్నారు. అదే క్రమంలో 13న క్షేత్ర పాలకులు, నవగ్రహాల పూజ, నక్షత్ర హోమం నిర్వహిస్తామన్నారు. 14న ఉదయం గో పూజ నిర్వహించి 10.30 గంటలకు వేద పండితుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథుల చేతులమీదుగా సీతారామ, లక్ష్మణ , ఆంజనేయుల విగ్రహాల ప్రతిష్ఠ నిర్వహించ నున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

అర్జీదారుల సమస్యలపై జాప్యం వహిస్తే సహించం

విశాలాంధ్ర - పార్వతీపురం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో 136 మంది అర్జీదారుల నుంచి వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు త్వరితగతిన పరిష్కారం కావాలని అన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి న్యాయమైన పరిష్కారాన్ని అందించాలని పేర్కొన్నారు. అర్జీదారుల విజ్ఞప్తులను అధికారులు క్షేత్ర స్థాయిలో స్వయంగా వెళ్లి పరిశీలించాలని సూచించారు. పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీ వాస్తవ, ఇన్‌చార్జి జేసీ కె.హేమలత, ఎస్డీసీ పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీరింగ్ అధికారులు కె.రాబర్ట్ పాల్, బి.శ్యామల, డా.ఎస్.మన్మధరావు, ఓ.ప్రభాకరరావు, కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, డ్వామా, ఐసీడీఎస్ పీడీలు కె.రామచంద్రరావు, డా. టి.కనకదుర్గ, బీసీ సంక్షేమ అధికారి ఎస్.కృష్ణ, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహనరావు, డీఎస్డీఓ కె.సాయికృష్ణ చైతన్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులను కల్పించండి: ఎమ్మెల్యే బోనెల

విశాలాంధ్ర - పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటు చేసిన తర్వాత కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని కలెక్టరేట్ ఐటీడీఏ భవనంలో నడవడం, ఎస్పీ ఆఫీసు లేకపోవడం, ఎస్పీ కార్యాలయం కూడా ఐటీడీఏ ట్రైనింగ్ సెంటర్లోనే ఉందన్నారు. పూర్తి స్థాయిలో పోలీస్ ఉద్యోగులను ఏర్పాటు చేయలేదన్నారు. కీలకమైన రెవెన్యూ వ్యవస్థలో 8 మంది తహశీల్దార్లు లేక ఇన్చార్జిలతో మండల రెవెన్యూ వ్యవస్థలు నడుస్తున్నాయన్నారు. మిగతా కొత్త జిల్లాలతో పోల్చుకుంటే పార్వతీపురం మన్యం జిల్లా బాగా వెనుకంజలో ఉందన్నారు. దీంతోపాటు జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి అతిథి గృహం కూడా లేకపోవడంతో మంత్రులు, రాష్ట్ర అధికారులు వచ్చిన సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తనఇల్లే అతిథి గృహంగా వారికి కొంత సమయం కేటాయిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని భర్తీ చేయకపోవడంతో విధులను కరెక్ట్‌గా నిర్వహించలేకపోతున్నారన్నారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఐటీడీఏలోనే నిర్వహిస్తున్నామని పక్కా భవనం లేకపోవడంతో ప్రజలు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా ఏర్పడి నాలుగేళ్లు గడుస్తున్న జిల్లాకు జిల్లా పరిషత్ గాని డిసిసిబిగాని ఏర్పాటు చేయలేదన్నారు. ఈఅంశాలపై ప్రభుత్వం, సంబంధిత మంత్రులు దృష్టిసారించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర - చింతూరు: ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపైన, ప్రజల్ని చైతన్యం చేయడం, ఏజెన్సీ ప్రాంత హక్కులు చట్టాలు కాపాడుకోవడం కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గిరిజనులను ఐక్యం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ తెలిపారు. సోమవారం తుమ్మల గ్రామంలో కామ్రేడ్ మొట్టుం రాజయ్య అధ్యక్షతన అమరాజీవి పత్రా ముత్యం 11వ వర్ధంతి కార్యక్రమం

నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేషులు మాట్లాడుతూ తుమ్మల చిదుమూరు ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పత్రా ముత్యం ఎర్రజెండా చేత పెట్టి ప్రజా పోరాటాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో తుమ్మల ఎంపీటీసీ వేక రాజ్ కుమార్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు పత్రా రమేష్, మొట్టమ్ నాగేశ్వరావు, శాఖా కార్యదర్శులు లెనిన్, గణేష్, పొద్దయ్య, కిట్టయ్య, దుర్గారావు, కుటుంబ సభ్యులు రాధాకృష్ణ, పాపారావు, జయ తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్‌లో ఉచిత శిక్షణ ఇవ్వండి

విశాలాంధ్ర - బెలగాం: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువతకు సివిల్స్ సర్వీసు పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వాలని గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్, జె.బంగారురాజు అన్నారు. ఈమేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఐటిడిఓ పిఓ అశుతోష్ శ్రీవాస్తవకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో పార్వతీపురం, సీతంపేట, విజయనగరం ఆయా ప్రాంతాల్లో ఉన్న గిరిజన విద్యార్థులు, నిరుద్యోగులు వందల సంఖ్యలో పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణలు లేక ఉద్యోగానికి వెళ్ళలేక నిరుద్యోగులుగా ఉన్నారన్నారు. గతంలో యూత్ ట్రైనింగ్ సెంటర్లలో నిరుద్యోగ యువతకు శిక్షణలు ఇచ్చేవారని, పాడేరు ఐటిడిఎ పరిధిలో నిరుద్యోగులకు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు.

ఇంటర్ పరీక్షలకు 372 మంది గైర్హాజరు

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి మంజులవీణ

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలో సోమవారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం మ్యాథ్స్ 11బి, జ్యుయాలజీ, హిస్టరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డి.మంజులవీణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించి జిల్లాలో సాధారణ కోర్సుల విద్యార్థులు 142 మంది, వొకేషనల్ విద్యార్థులు 230 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా ఎగ్జామినేషన్ కమిటీతో పాటు రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణ చేసాయన్నారు. సీతానగరం మండలంలోని జోగంపేట ప్రతిభ కళాశాల పరీక్షా కేంద్రంలో 146 మంది విద్యార్థులు హాజరుకాగా 4గురు విద్యార్థులు గైర్హాజరయినట్లు సిఎస్ కృష్ణారావు, డిఓ శాంతిలు తెలిపారు. సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 243 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 9మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు సిఎస్ ప్రదీప్ కుమార్, డిఓ మహారాణాలు తెలిపారు.

ఫర్నిచర్ నెపంతో పరీక్ష కేంద్రం రద్దు అన్యాయం

విశాలాంధ్ర - బెలగాం: సీతానగరం మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ కేంద్రంగా గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఎత్తివేయడం అన్యాయమని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.డేవిడ్ అన్నారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాల 1982 స్థాపితం నుండి ఈనాటి వరకు ఎటువంటి ఫర్నిచర్ కేటాయించకుండా ఉమ్మడి జిల్లా విద్యా శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు. అదే సందర్భంలో మండల కేంద్రంగా ఆనాటి నుండి పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కేంద్రంగా మంచి గుర్తింపు పేరు ప్రఖ్యాతిగా నిలిచిందని, చుట్టుప్రక్కల అనేక పాఠశాలల నుండి పరీక్ష కేంద్రానికి చాలా ఉత్సాహంగా హాజరయ్యేవారని, నేడు త్రీ మెన్ కమిటీ నివేదిక ఆధారంగా ఫర్నిచర్ లేనందున పరీక్ష కేంద్రం అనవసరం లేదన్నట్టు జిల్లా అధికారులకు నివేదించడంతో పరీక్ష కేంద్రాన్ని పూర్తిగా రద్దు చేశారని, ఇది వందలాది విద్యార్థులకు భవిష్యత్తని తెలిపారు. పాఠశాల అన్ని తరగతులకు శాశ్వత ఫర్నిచర్‌ను ఏర్పాటు చేయాలని, రానున్న విద్యా సంవత్సరం నుండి యధావిధిగా పరీక్ష కేంద్రాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు పి. రాజశేఖర్ పాల్గొన్నారు.

విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపితే సహించేది లేదు

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపాలని చూస్తుందని, ఇది ప్రజలు సహించరని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ అన్నారు. మండల కేంద్రంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆ పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం విద్యుత్ బిల్లులను దహనం చేస్తూ ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దుబాటు చార్జీల పేరుతో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సుమారు 8 వేల కోట్లకు పైగా ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపేందుకు సిద్ధపడిందని ఇది ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు చేసిన కూటమి నాయకులు, ప్రభుత్వం ఏర్పాటైన తరువాత వచ్చే నెల నుండి విద్యుత్ చార్జీలను పెంచబోతున్నారని, ఈ విధానం సామాన్య ప్రజల నడ్డి విరచాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రూ అప్ చార్జీల పేరుతో, వ్యాపార, వాణిజ్య రంగాలతో పాటు సామాన్య ప్రజలపై కూడా విద్యుత్ భారాన్ని మోపే చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సాగిన చిరంజీవి, మజ్జి రాంబాబు, నాగేంద్ర, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

పది పరీక్షల హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోండి

జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతి నాయుడు



విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం మార్చి 17వ తేదీ నుంచి నిర్వహించు ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలు, మార్చి 2025కు సంబంధించిన అభ్యాసకుల హాల్ టికెట్లను సంబంధిత స్టడీ సెంటర్స్ నుంచి పొందవచ్చని జిల్లా విద్యా శాఖాధికారి డా. యన్.తిరుపతినాయుడు తెలిపారు. హాల్ టికెట్లను వాట్సాప్ - మన మిత్ర లేదా అధికారిక వెబ్ సైట్ నుంచి పొంద వచ్చన్నారు. వాట్సాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకునే విధానంపై ఆయన వివరించారు. పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లను మార్చి 9వ తేదీ నుంచి వాట్సాప్ - మన మిత్ర ద్వారా విద్యార్థులు నేరుగా డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు. అభ్యర్థులు వారి వాట్సప్ ద్వారా 95523 00009 నెంబరు కి హాయ్ అనే సందేశాన్ని పంపాలని, చూజ్ సర్వీస్ లేదా సేవను ఎంచుకోండి పై క్లిక్ చేయాలని అన్నారు. తర్వాత ఎడ్యుకేషనల్ సర్వీస్ లేదా విద్యా సేవలను ఎంచుకోవాలని సూచించారు. ఆ తదుపరి ఏపీ ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ మార్చి 2025 హాల్ టికెట్ ఎంచు కోవాలని, తర్వాత విద్యార్థి అడ్మిషన్ నెంబర్, పుట్టిన తేదీని నమోదు చేసి, మీ హాల్ టికెట్ ను స్వీకరించడానికి కన్ఫర్మ్ పై క్లిక్ చేయాలని, డౌన్లోడ్ చేసుకొన్న హాల్ టికెట్ నందలి వివరాలు సరిచూసు కోవాలని వివరించారు. హాల్ టికెట్లను, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వారి అధికారిక వెబ్సైట్ హెచ్టిటి పిఎస్ డబ్ల్యు డబ్ల్యు ఏపీ ఓపెన్ స్కూల్. ఏపీ గవర్నమెంట్ ఇన్ నందు కూడా డౌన్లోడ్ చేసుకుని ప్రింట్ తీసుకోనవచ్చని స్పష్టం చేశారు.

సిపిఎల్ టోర్నీ విజేతగా వి.ఆర్ పురం వారియర్స్

విశాలాంధ్ర - చింతూరు: చింతూరు డివిజన్ కేంద్రంలో సంతపాకల క్రికెట్ గ్రౌండ్‌లో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి గ్రెజ్ బాల్ (మ్యాచ్ బాల్) క్రికెట్ టోర్నమెంట్ విజేతగా వి.ఆర్.పురం వారియర్స్ నిలిచింది. ఈ క్రికెట్ టోర్నిని ఐపిల్ తరహాలో చింతూరు డివిజన్‌లో మంచి ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులను వేలం వేసి ఎంపిక చేసుకుని చింతూరు క్రికెట్ క్లబ్, ఆర్ జె స్ట్రైక్ ఫోర్స్, యటపాక వారియర్స్, మోతుగూడెం క్రికెట్ క్లబ్, తుమ్మల లైగర్స్, వీఆర్ పురం చాలంజర్స్ జట్లుగా విభజించి లీగ్స్ పద్దతిలో ఈ టోర్ని నిర్వహించాయి. అనంతరం సిపిల్ టోర్ని నిర్వాహకులు విజేతలగా నిలిచిన జట్లకు విన్నర్ రన్నర్ కప్‌లతో పాటు మొదటి బహుమతి గా రూ.30000/-, ద్వితీయ బహుమతి రూ. 20000/- దాతల సహాయంతో అందించారు. బెస్ట్ బ్యాటర్‌గా వి ఆర్ పురం వారియర్స్ నుండి గౌతమ్ 7మ్యాచ్ లకు 234 పరుగులు, బెస్ట్ బౌలర్ సి సి ఎ టీమ్ కెప్టెన్ గణేష్ 6 ఇన్నింగ్‌లకు 11 వికెట్లు, బెస్ట్ ఫీల్డర్ పి శేఖర్ ఎటపాక వారియర్స్, మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ సునీల్ వి ఆర్ పురం వారియర్స్ నిలిచారు.

ఈ బహుమతి కార్యక్రమంలో వైస్ ఎంపిపి చిన్ని, మడివి రాజు (జనసేన), సీనియర్ క్రికెట్ క్రీడాకారులు షాహింషా, సొంది నాగేశ్వరరావు, చిన్నబ్బి, సిసిఎ గణేష్, ప్రదీప్, రమేష్, పి,సూరి, బుచ్చిరాజు, శంకర్, సురేష్ పిసి, గంగారాజు, బిట్టు, అంజు, అర్జున్, వర్షిత్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ప్రత్యేక సీట్ కేటాయించాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులలో ప్రత్యేక సీటు కేటాయించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలో రేఖపల్లి లోని ఏఎస్డిఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కోఆర్డినేటర్ ఎన్.రవి సోమవారం పాడేరు ఏపీఎస్ఆర్టీసీ డిపో సూపరిడెంట్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు బస్సులో ప్రయాణం చేసేటప్పుడు వారికి ప్రత్యేక సీటు కేటాయించకపోవడం వల్ల నిల్చుని ప్రయాణం చేసే క్రమంలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందనీ, ఈ విషయమై పాడేరు కలెక్టర్కు సమాచారం తెలిపామన్నారు. ప్రతి బస్‌లో దివ్యాంగులకు సీటు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిన ఇప్పటివరకు ఏ బస్సుల్లో దివ్యాంగులకు మాత్రమే అని సీటు వెనకాల సైడుకు వ్రాయలేదని ఆయన అన్నారు. దీనిపై తప్పకుండా మీకు కేటాయించిన సీట్లలో వెనక భాగంలో విండో సైడుకు వికలాంగులకు

మాత్రమే అన్ని బోర్డు తప్పకుండా రాయస్తామని వారు చెప్పారు. అదేవిధంగా బస్సులో ప్రయాణం చేసే మామూలు వ్యక్తులు వికలాంగులకు సహకరించాలని వారికి కేటాయించిన సీట్లలో వారిని కూర్చునే విధంగా సపోర్ట్ చేయాలని వారు కోరారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కురుపాం: ఈనెల 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కడ్రక మల్లేశ్వరరావు కోరారు. జనసేన మండల నాయకులు నేరడబిల్లి వంశీ ఆధ్వర్యంలో సోమ వారం సాయంత్రం కురుపాంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి కె. మల్లేశ్వరరావు పాల్గొన్నారు. రావాడ జంక్షన్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి బస్టాండ్ వద్ద చలో పిఠాపురం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో ఉన్న ప్రతి ఒక్క జన సైనికుడు పిఠాపురంలో జరగబోయే ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల జనసేన కన్వీనర్లు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శులు, నాయకులు నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

తాళ్లబురిడిలో డయేరియా అదుపులోనే ఉంది

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ భాస్కరరావు

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మండలం తాళ్ళబురిడి గ్రామంలో డయేరియా అదుపులోనే ఉందని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం గ్రామంలో పర్యటించి ప్రస్తుత పరిస్థితిపై పర్యవేక్షణ చేసిన అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత శుక్రవారం గ్రామంలో విరేచనాలు, వాంతులతో 19 మంది ఇబ్బంది పడగా, వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి చికిత్స అందజేసి పర్యవేక్షణ చేయడం జరిగిందని అన్నారు. విషయం తెలిసిన వెంటనే శనివారం గ్రామంలో పర్యటించామని, డయేరియా లక్షణాలు ప్రబలకుండా వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధి లక్షణాలు పూర్తిగా తగ్గు ముఖం పట్టే వరకు కొనసాగించాలని ఆదేశించినట్లు తెలిపారు. నిత్యం రోగులను పర్యవేక్షణ చేయాలని వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించామని, షిఫ్ట్ ల వారీగా డ్యూటీ రోస్టర్ వేసి గ్రామంలో నిరంతరం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతూ చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. గృహ సందర్శనలు చేసి వ్యాధి లక్షణాలు తక్షణమే గుర్తించాలని వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. అప్పటి నుంచి ప్రతీ రోజూ గ్రామంలో ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ సిబ్బందికి సూచనలు చేస్తున్నామని సోమవారం నాటికి గ్రామంలో వ్యాధి లక్షణాలు కొంత తగ్గుముఖం పట్టాయని, అందరి ఆరోగ్యం బాగానే ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇతర చిన్న అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి శిబిరంలో వైద్య పరీక్షలు జరిపి వైద్యులు మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 12 చోట్ల త్రాగునీటి నమూనా పరీక్షల నిర్వహించగా ఫలితాలు నెగెటివ్‌గా గుర్తించడం జరిగిందన్నారు. గ్రామంలో వరుసగా ఫంక్షన్స్ జరుగుతున్నందున, కలుషిత ఆహారం తీసుకోవడం ద్వారా ఇలాంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. అలాగే గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడాలని, శాఖల సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని సూచించినట్లు చెప్పారు. అందరూ కాచి చల్లార్చి వడగట్టిన నీటిని త్రాగాలని, ఎప్పటికపుడు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించినట్లు తెలిపారు. వ్యాధి లక్షణాలు పూర్తిగా నయమయ్యేవరకు వైద్య శిబిరం కొనసాగించాలని సిబ్బందిని ఆదేశించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ మోహన్, వైద్యాధికారులు డా. ఐశ్వర్య, డా. కౌశిక్, ఎపెడిమిక్ ఈఓ సత్తిబాబు, డిఎస్ఓ శంకర్, సిసి శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలతో సతమతమవుతున్న ఆదివాసిలు

విశాలాంధ్ర - కొయ్యూరు: గిరిజన ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు అవినీతికి పాల్పడుతూ విధులకు డుమ్మా కొడుతున్నా ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు వారికి కొమ్ముకాస్తున్నారని ఆదివాసి జేఏసీ నాయకులు విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో గల గిరిజన భవన్లో ఆదివాసి జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.అశోక్ లాల్, పాడి లవరాజు మాట్లాడుతూ మండలం లో అనేక సమస్యల వలయంలో చిక్కుకున్న ఆదివాసీలు కనీస ఆరోగ్య భద్రత నోచుకోని మండలవాసులు, మండల పరిషత్తుకు కూతవేటు దూరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్న గత మూడు సంవత్సరాలుగా డాక్టర్లు విధులకు రాకపోయినా ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ కు కొమ్ము కాస్తున్న ఉన్నతాధికారులు అని అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయంలో పనుల నిమిత్తమై హాజరైన వివిధ పంచాయతీల మండల వాసులకు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండల కేంద్రానికి డబల్ లైన్ రోడ్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మారుమూల బూదరాళ్ళ,మఠం భీమవరం,యూ చీడి పాలెం పంచాయితీలకు సక్రమంగా సురక్షిత తాగునీరు, అనేక గ్రామాల్లో సాగునీటి చెక్ డాములు, ప్రభుత్వ భవనాలు లేక పూరిపాకలో పాఠశాలలు మరికొన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం లేక గర్భిణీ స్త్రీలకు తప్పని డోలిమో తలుతో అనేకమంది ప్రాణాలు పోతున్నాయి అన్నారు అలాగే,నాణ్యతలేని విత్తనాలతో దిగుబడి రాక నష్టపోతున్న రైతులు అని తెలిపారు, అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయని గిరిజన సహకార సంస్థలు. విపత్తులు సంభవించినప్పుడు మండలంలో ఏ రైతుకు అందని పంట నష్టపరిహారం, దళారుల బారిన జీడి మామిడి రైతులు పనులు లేక వలసలు పోతున్న శ్రామికులు అనేక సమస్యలపై మండల సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించవలసిన ప్రజా ప్రతినిధులు పరిష్కార మార్గంగా అడుగులు వేయాల్సిన అధికారులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్న కొయ్యూరు మండల ఆదివాసి లు మండల సర్వసభ్య సమావేశం పరిష్కార మార్గమా మూడు నెలలకు ఒకసారి జరిపే సమావేశమా అంటు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల ఆదివాసి జే ఏ సి నాయకులు కాకరీ చిన్నారావు,ఉల్లి సూరిబాబు, కొర్రు బాబూరావు, కాకరీ సామునాయుడు పాల్గొన్నారు.

వరిలో కాండం తొలుచు పురుగు పట్ల జాగ్రత్తగా ఉండాలి

వ్యవసాయాధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర - పాచిపెంట: రబీ సీజన్లో వరి పంట సాగు జనవరి నెల ఆఖరణ ప్రారంభం అవుతుందని ఇలా ఆలస్యంగా వరి నాట్లు వేసినట్లయితే కాండం తొలుచు ఆశిస్తుందని కాబట్టి రైతులు నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. చెరుకుపల్లి గ్రామంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.నాగమణితో కలిసి వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పీక పురుగు లేదా కాండం తొలుచు పురుగు వరి పంటను ఆశించిందని తల్లి రెక్కల పురుగు ఆకు చివర్లలో గుంపులుగా గుడ్లు పెడుతుందని, పిల్ల పురుగులు గుడ్ల నుండి పొదిగిన తర్వాత కాండం మొదలుకు చేరి మనందరం చేసి వేర్ల నుండి నీరు పోషకాలు అందకుండా చేయడం వలన గొట్టంలా తయారవుతుందని అన్నారు. దీనిని లాగితే సులభంగా బయటకు వస్తుందని తెలిపారు. దీని నివారణకు కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ అనే మందును లీటర్ నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని లేదా అగ్ని అస్త్రం ఎకరానికి ఐదు లీటర్లు పిచికారి చేసుకోవాలని పంట బాగా తడిచేటట్టు చూడాలని తెలిపారు అంతేకాకుండా ఎంటియు 1 0 1 0 రకానికి అక్కడక్కడ అగ్గి తెగులు సోకిందని నివారణకు ట్రై సైకలాజోల్ అనే మందును లీటర్ నీటికి ఒక మిల్లీ లీటర్ మందు కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ దశలో పికపురుగులు నివారించుకోకపోతే కంకి వచ్చిన తర్వాత గింజలు నిండుకోకుండా ఉండాల వలన తాలు కంకి వస్తుందని అప్పుడు నష్టపరిమితే అధికంగా ఉంటుందని కాబట్టి పిలక దశలోనే నివారించుకోవాలని తెలిపారు.

ఏజెన్సీ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - కురుపాం: కురుపాం నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఎదుర్కొంటున్నా పలం సమస్యలు రాష్ట్ర విప్ కురుపాం ఎమ్మెల్యే ప్రస్తావించారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ గిరిజన సంక్షేమం, అభివృద్ధి కోసం బడ్జెట్లో 8159 కోట్లు మంజూరు చేసినందుకు గిరిజనుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఎస్సీ, ఎస్టీ లకు 200 యూనిట్లు వరకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ఐటిడిఎ ద్వారా ట్రైకర్ రుణాలు గిరిజనులకు ఇవ్వాలని, 544 గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం లను నియమించాలని, గిరిజన ప్రాంతాల్లో రహదారులు నిర్మాణానికి ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వాలని, , గిరిజన సంక్షేమ గురుకులాల్లో కూటమి ప్రభుత్వం హాయాంలో కాస్మోటిక్స్ ఇవ్వడం జరుగుతుందని, ఐటిడిఏ, ఐటిఐ లలో గిరిజనులకు కేటాయించిన ఉద్యోగాలు గిరిజనులకే అవకాశం కల్పించాలని, జీసిసి ద్వారా గిట్టుబాటు ధర కల్పించి, గిరిజనులు పండించే అటవీ ఫలశయాన్ని ప్రభుత్వమే వివిధ శాఖల ద్వారా కొనుగోలు చేయాలని, మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి 2019-20 ఆర్థిక సంవత్సరంలో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్, ఐటిడిఎ నిధులతో కాంపౌండ్ వాల్ నిర్మించారని దానిని పరిశీలించాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులకు స్పీకర్‌ను కోరారు.

హలో రాజవొమ్మంగి చలో పిఠాపురం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: జనసేన పార్టీ ఆవిర్భవించి ఈ నెల 14వ తేదీకి 11 సంవత్సరాలు పూర్తయి 12వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆ పార్టీ నాయకుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 14న పిఠాపురంలో జరిగే భారీ బహిరంగ సభకు మండల పార్టీ శ్రేణులు హాజరు కావాలంటూ రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ జనసైనికులతో కలిసి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్డంగి శివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంర్గత విభేదాలను పక్కన పెట్టి పార్టీ అభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని, పార్టీలో ఎటువంటి విభేదాలున్నా తన దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. అనంతరం పాత్రికేయులు లేవనెత్తిన పలు సమస్యలైన వివాహ ధ్రువ పత్రాలు, వైద్యం, విద్య, రహదారి సమస్యలను ఆయన తెలపగా అవి ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ ప్రసంగి ఆదినారాయణ, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కుర్ల రాజ శేఖర రెడ్డి, లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి,మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, జనసేన నాయకులు గుర్రం సాయి,మండల ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట సత్య అప్పారావు, యువజన అధ్యక్షులు కొచ్చా లోకేష్, జనసేన నాయకులు బొదిరెడ్డి రాజు, జనసేన వీర మహిళ పాతర సీతామహాలక్ష్మి, పోకల మల్లికాసులు, గోకురుబోయిన అరుణ తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా జోలికి వెళ్లొద్దు

విశాలాంధ్ర - గంగవరం: మహమ్మారి నాటు సారా జోలికి ఎవరు వెళ్ళ వద్దని వెళ్లి ఆరోగ్యంతో పాటు కుటుంబాలను నాశనం చేసుకోవద్దని అనకాపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సుర్జిత్ సింగ్, ఏఎస్ఆర్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ధీర్ సూచించారు. సోమవారం మండలంలోని పాత రామవరం లో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటు సారా తయారీ విక్రయాలు చట్టరీత్యా నేరమని, నాటుసారా తయారీదారులు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలన్నారు. నవోదయం కార్యక్రమాల ద్వారా చేపట్టే చర్యలను కళాజాత ద్వారా వివరించారు. ఈ కళాజాతలో నాటుసారా వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్వతి, గంగవరం ఎడిషనల్ ఎస్సై రాంబాబు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయం భవనం నిర్మించాలి

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి మండలం వేంగడ పంచాయతీలో సచివాలయం కేంద్రం మంజూరు చేయాలని గ్రామప్రజలు, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఎ.వి.వి.కుమార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ అనంతగిరి మండలంలో 24 పంచా యితీలు ఉండగా 21 సచివాలయాలు మాత్రమే శాంక్షన్ చేశారన్నారు. మారుమూల పంచాయితీ అయిన వేంగడ గ్రామ పంచాయతీకి సచివాలయం కేటాయించకుండా పైనంపాడు పంచాయతీలో విలీనం చేయడం వలన 12 నుండి 16 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ప్రజలు, వికలాంగులు, వృద్ధులు, వికలాంగులు వితంతువులు, సచివాలయం సేవాలు పొందడం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వేంగడ పంచాయతీలో 2500 జనాభా కలిగి ఉన్నారని, ప్రభుత్వం ఇప్పుడు సచివాలయం మంజూరు చేసే ప్రక్రియలో ప్రజల సౌకర్యార్థం కోసం వేంగడ పంచాయతీలో సచివాలయం కేంద్రం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేంగడ మాజీ సర్పంచ్ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు సివేరి కొండలరావు, ఎస్.బుట్టన్న, వేంగడ సూపర్ సర్పంచ్ ఎమ్.గోవింద్, వేంగడ వైస్ సర్పంచ్ పీసా కమిటీ సభ్యులు మజ్జి రామన్న, సివేరి కళ్యాణ్, పాంగి భీమన్న, మజ్జి మాణిక్ చందర్, గోమంగి కొనోడి సింహాద్రి, అప్పలనాయుడు, వార్డు మెంబర్స్ చప్పి సింహాద్రి, బడ్నాయిన్న, భూషన్న, పాంగి రాజారావు, రాంబాబు, మజ్జి గోవింద్, అద్దు నాయుడు, రామారాజు కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్లకోమా వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర - డుంబ్రిగుడ: ఈనెల 9 నుంచి 15 వరకు జరగనున్న ప్రపంచ గ్లకోమా వారోత్సవాల్లో భాగంగా స్థానిక డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అప్తల్మిక్ అసిస్టెంట్ అప్పారావు ఆధ్వర్యంలో సోమవారం కంటి వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్లకోమా వ్యాధితో కంటి చూపులో జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు పి.రాంబాబు, అంబిక రాణి, ఎంపీహెచ్ ఇఒ సౌరి, హెల్త్ సూపర్వైజర్ల్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ పిటీషన్లను పరిష్కారం చేయండి

జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారంనాడు ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి నిర్వహించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి పరిష్కారం చేయాలని కోరారు. 14 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు డి.సి.ఆర్.బి. ఎస్సై ఫ్రక్రుద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

కారును ఢీకొన్న లారీ: ఒకరు మృతి

విశాలాంధ్ర - గరుగుబిల్లి: కారును లారీ ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇందుకు సంబంధించి స్థానిక ఎస్ఐ పి.రమేష్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం పార్వతీపురం పాలకొండ ప్రధాన రహదారి పరిధిలోని సుంకి జంక్షన్ వద్ద సోమవారం పార్వతీపురం నుంచి గుమ్మలక్ష్మీపురం సమీపంలోని వెళుతున్న కారును ఖడ్గవలస నుంచి పార్వతీపురం వైపు కర్రల లోడుతో వెళుతున్న లారీ బలంగా ఢీకొట్టడంతో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. ఈఘటనలో కారు డ్రైవర్ కె హరిప్రసాద్ (29) స్టీరింగ్ మధ్య ఇరుక్కొని అక్కడికక్కడే మృతి చెందారు. అదేవిధంగా కారులో ఉన్న ఎల్ గౌరీశంకర్, బి శ్రీనులకు తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై రమేష్ నాయుడు తెలిపారు. ఈమేరకు క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అదేవిధంగా మృతదేహమును పోస్టుమార్టం పార్వతిపురం జిల్లా ఆసుపత్రికి తరలించామన్నారు.

శివాలయాన్ని అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర - గంగవరం: సుమారు 50 సంవత్సరాలు చరిత్ర కలిగన గంగవరం మండలం కుసుము రాయి శివాలయాన్ని అభివృద్ధి చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ, గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు. మహాశివరాత్రి వేడుకలు ముగింపును పురస్కరించుకొని సోమవారం కుసుమరాయి శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 500 మంది స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోసు రామకృష్ణ సునీత ,అనిల్, గణేష్ ,సత్తిబాబు ,బాలయ్య, అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు వితరణ

విశాలాంధ్ర - అనంతగిరి: తన స్వగ్రామానికి ఏదైనా చేయాలనే ఉద్దేశంతో విశాఖపట్నం సిటీ క్రైమ్ బ్రాంచ్ సిఐగా పనిచేస్తున్న జీనబాడు గ్రామానికి చెందిన దాలిబాబు అదే గ్రామంలో ఉన్న బాలికల వసతి గృహం మండల పరిషత్ పాఠశాలలకు తన వంతు సహాయాన్ని సోమవారం అందించారు. తన తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రామంలో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేసిన ఆయన అనంతరం బాలికల వసతి గృహానికి సుమారు 10 సీలింగ్ ఫ్యాన్లు ఉపాధ్యాయుల కోరిక మేరకు అవసరం ఉందని గుర్తించి అందించినట్లుగా చెప్పారు. అదేవిధంగా మండల పరిషత్ పాఠశాలలో ఉన్న సుమారు 30 మంది విద్యార్థులకు కంచం వాటర్ బాటిల్ పెన్నులు వంటివి అందించినట్లు చెప్పారు . గతంలోనూ ఈయన గ్రామంలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు వంటివి ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండేవారు పలుమార్లు గ్రామంలోని తనకు తోచిన సాయం చేస్తూ తన ఉదాసీనత చాటుకున్నారు.